తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్: గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

18 ఫిబ్రవరి 2024

సంపుటి: 01

సంచిక: 261

పేజీలు: 8

వెల రూ.5.00

Epaper: www.tharangalu.com

Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna


## ధనికులు, పేదలు సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి

- దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి
- ఉత్తరప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండో రోజు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఉత్తరప్రదేశ్:** దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ధనికులు, పేదలు అనే భావన పోయి అందరూ సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి జరిగినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండో రోజు గుడౌలియాలో సాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓపెన్ జీపుపై నిలబడి పర్యటించారు. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. ప్రేమతో కూడిన భారతదేశంలో ద్వేషానికి చోటు లేదన్నారు. ప్రజల మధ్య గొడవల వల్ల దేశం బలహీనమవుతుంది. దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. నేను గంగమ్మకు నమస్కరించి ఈ యాత్రలో పాల్గొంటున్నాను. అందరూ తమ సోదరుడిని కలిసేందుకు వచ్చారు. దేశంలో రెండు మిగతాది 2లో


## వెయ్యి మంది ఆటో డ్రైవర్‌లకు ప్రమాద బీమా పత్రాలు




**తరంగాలు/ హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మంది ఆటో డ్రైవర్‌లకు రూ.లక్ష మిగతాది 2లో

## గర్భిణీపై సామూహిక లైంగిక దాడి

- ఆపై కిరోసిన్ పోసి..



**భోపాల్:** ముగ్గురు వ్యక్తులు గర్భిణీపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మరో మహిళతో కలిసి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80 శాతం కాలిన గాయాలైన ఆ గర్భిణీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతున్నది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 34 ఏళ్ల గర్భవతి ఆమె భర్త తనపై అత్యాచారానికి పాల్పడినట్లు చాంద్ కా పురా గ్రామానికి చెందిన ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో గర్భిణీ మహిళ భర్తను అరెస్ట్ చేయడంతో జైలుకెళ్లిన అతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. కాగా, భర్తపై అత్యాచారం కేసు పెట్టిన మహిళతో రాజీ కోసం గర్భిణీ ప్రయత్నించింది. ఆ మహిళ గ్రామానికి వెళ్లింది. ఆ ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆ మహిళతోపాటు ఆ ముగ్గురు కలిసి గర్భిణీపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80 శాతం కాలిన గాయాలైన ఆమెను గ్వాలియర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. మెజిస్ట్రేట్ సమక్షంలో ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# తమిళనాడులో భారీ అగ్నిప్రమాదం

- 10 మంది సజీవ దహనం..

9మందికి తీవ్ర గాయాలు



**తరంగాలు/ తమిళనాడు:** తమిళనాడులో మరో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 10 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు ధాటికి పది మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు మహిళలు కూడా ఉన్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. విరుద్ నగర్ జిల్లాలోని ముత్తుసమయపురం గ్రామంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బాణసంచా ఫ్యాక్టరీలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా అంటుకున్న మంటలతో పేలుడు సంభవిం చింది. వెరైటీ బాణసంచా తయారీ చేస్తున్న సమయంలో పేలుడు జరిగిందని పోలీసులు అనుమాని స్తున్నారు. బాణసంచాలో కెమికల్స్ కారణంగా పేలుడు జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు కారణంగా గోడౌన్‌లో మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలో మిగతాది 2లో

## గత ప్రభుత్వ తప్పిదాల వల్లే సాగునీటి రంగంపై తీవ్ర ప్రభావం


- శాసనసభలో శ్వేతపత్రం విడుదల
- బీఆర్ఎస్ నేతలు చేసిన తప్పులను ఒప్పుకోవాలి
- కేసీఆర్ విధానాల వల్లే తీవ్ర అన్యాయం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

**తరంగాలు/హైదరాబాద్:** సాగునీటి రంగంపై తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో శనివారం నాడు శ్వేతపత్రం విడుదల చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతల్లో చేసిన తప్పిదాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి రంగంపై ప్రతిపక్షాల అభిప్రాయాలను విన్నమని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజనీర్లతో కమిటీ వేసిందని తెలిపారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరో మిగతాది 2లో



## రాజకీయాలను కలుషితం చేసిన జగన్

- ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు
- జగన్ తండ్రే నాకు భయపడ్డాడు..
- జగన్... చిల్లర రాజకీయాలు మానుకుని గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకో..
- సంపద సృష్టించి ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ అందిస్తాం
- జాబ్ క్యాలెండర్ ప్రకటించి నియమకాలను చేపడుతాం
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు



**తరంగాలు/ అమరావతి:** ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. మరో 52 రోజుల తర్వాత టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుం దని ధీమాను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అభ్యర్థులు దొరక్క మిగతాది 2లో

## హస్తం గూటికి ఈటల.?

- కరీంనగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ..?
- కాంగ్రెస్ గూటికి చేరిన మహేందర్ రెడ్డి..
- గత పది రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరికలు

02లో..





## అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి అడుగులు

- అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏడు దశల్లో 65 మందికి పైగా అభ్యర్థుల మార్పులు
- అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో దాదాపు పూర్తయిన ప్రక్రియ
- త్వరలో ప్రకటించబోయే 9 పార్లమెంటు స్థానాల్లో రెండు సిట్టింగులకు అవకాశం ?

02లో..

## ప్రాజెక్టులపై విపక్షాల మధ్య మాటల యుద్ధం

**తరంగాలు/ హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రాజెక్టులపై అధికార.. విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. పదేళ్లలో ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకొని పబ్బం గడిపారని ఎద్దేవా చేశారు. ఉత్తమ్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ఎక్కడ ఉందం టూ కౌంటర్ ఇచ్చారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కుర్చీ వేసుకొని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ ఎక్కడకు పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. అంతకు ముందు సాగునీటి రంగంపై శాసనసభలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయగా.. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నీటి వాటా లు, ప్రాజెక్టుల అప్పగింతలపై గత బీఆర్ఎస్ ప్రభు త్వంపై మంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రం ఏర్పాటు నాటికి 57 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. 2014-23 మధ్య ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.1.81 లక్షల కోట్లు అని.. ఒక్కో ఎకరానికి అయిన ఖర్చు రూ.11 లక్షలు అని చెప్పుకొచ్చారు. గతంతో పోలిస్తే ఒక్కో ఎకరానికి ఖర్చు 12 రెట్లు పెరిగిందన్నారు. పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి కావడానికి రూ.1.75 లక్షల కోట్లు కావాలన్నారు. తెలంగాణ వచ్చినా కూడా నీళ్ల దోపిడీ ఆగలేదన్నారు. గత పదేళ్ల పాలనలో నీళ్ల దోపిడీ పెరిగిందని ఆరోపించారు. గత పాలకులు ఇంజినీర్లు, నిపుణుల సూచనలు పట్టించుకో కుండా సొంత ఇంజినీరింగ్ ఆలోచన చేశారని మండిప డ్డారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. కృష్ణా జలాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా సాధనలో విఫలమయ్యారన్నారు. కృష్ణా జలాల్లో మన వాటా కోసం గత ప్రభుత్వం పట్టుపట్టలేదని.. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లే ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఓంపీలు వచ్చాయ న్నారు. కేసీఆర్ విధానాల వల్లే హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. కృష్ణా బేసిన్‌లో న్యాయంగా తెలంగాణకు 68 శాతం వాటా రావాలన్నారు.

## తమిళనాడులో భారీ అగ్నిప్రమాదం

– మొదటి పేజి తరువాయి

ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు మంటల్లో చిక్కుపోయారు. పదిమంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను శివకాశి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సత్తూరు, వెంబకొట్టై, శివకాశీ నుండి ఫైరింజన్లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాద సమయంలో కర్మాగారంలో మొత్తం 150 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సత్తూరు, శివకాశి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రుల్లో చేరిన క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి రెవిన్యూ, పోలీస్ అధికారులు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గత ప్రభుత్వ తప్పిదాల వల్లే సాగునీటి రంగంపై తీవ్ర ప్రభావం

– మొదటి పేజి తరువాయి

స్థలంలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే అడుగు పడిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులపై ప్రజలకు క్షమాపణ చెప్పకుండా ప్రభుత్వాన్ని దబాయిస్తున్నారని అన్నారు. వారు చేసిన తప్పులను అంగీకరించినట్లయితే తెలంగాణ సమాజంలో వారు చులకన కాకుండా ఉండేవారని అన్నారు. గులాబీ నేతలు తప్పులను అంగీకరించకుండా అసెంబ్లీలో ఎందుకు ఎదురుదాడి చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే తప్పుల తడక అంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు చేసిన తప్పులను ఒప్పుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా కోసం గత కేసీఆర్ ప్రభుత్వం పట్టుపట్టలేదని..అందువల్లే ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఓంపీలు వచ్చాయని మండిపడ్డారు. కేసీఆర్ విధానాల వల్లే హైదరాబాద్,రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధనికులు, పేదలు సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి

– మొదటి పేజి తరువాయి

భారతదేశాలు ఉన్నాయి. ధనవంతులకు ఒకటి. పేదలకు మరొకటి. దేశంలోని రైతులు, కార్మికుల సమస్యలను మీడియా చూపడం లేదు. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం రెండు సమస్యలు పీడిస్తున్నాయి" అని రాహుల్ గాంధీ ఈ పర్యటనలో అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలను ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర శుక్రవారం బిహార్ నుంచి చందువాలీ వద్ద ఉత్తరప్రదేశ్ లోకి ప్రవేశించింది. రాయ్‌బరేలీలో జరిగే యాత్రలో తాను పాల్గొంటానని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తెలిపారు. దేశానికి తూర్పు నుంచి పశ్చిమం వైపునకు సాగుతున్న ఈ యాత్ర 15 రాష్ట్రాల గుండా 6,700 కిలోమీటర్లు సాగనుంది.

## వెయ్యి మంది ఆటో డ్రైవర్‌లకు ప్రమాద బీమా పత్రాలు

– మొదటి పేజి తరువాయి

చొప్పున ప్రమాద బీమా పత్రాలను కేటీఆర్ అందజేశారు. వికలాంగులకు వీల్ చైర్‌లను పంపిణీ చేశారు. 70 కిలోల కేక్ కటింగ్ చేశారు. కేసీఆర్ జన్మదిన వేడుకలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. కేసీఆర్ రాజకీయ, ఉద్యమ నేపథ్యంతో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు లక్ష రూపాయల కవరేజీ వచ్చే విధంగా ప్రమాద, ఆరోగ్య బీమా పత్రాలను, వికలాంగులకు వీల్ ఛైర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, కార్పొరేటర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రచార అంశాలపై పార్టీ వర్గీయులకు దిశానిర్దేశం



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో బీజేపీ పార్టీకి చెందిన ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఆ మీటింగ్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం ఎలా ప్రచారం చేయాలన్న అంశాలను ఆయన తమ పార్టీ వర్గీయులకు దిశానిర్దేశం చేశారు. పేద ప్రజల కోసం తమ ప్రభుత్వం ఎలా పనిచేసింది, దేశ అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా భారత ర్యాంకింగ్ ఎలా పెరిగిందన్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు గెలవడం తమ పార్టీ సిద్ధాంతకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అవుతుందన్నారు. ఆర్టికల్ 370ని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించినట్లు మోదీ గుర్తు చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ఆ ఆర్టికల్‌ను బీజేపీ సర్కారు 2019 ఆగస్టులో రద్దు చేసిన విషయం తెలిసిందే. పోలింగ్ బూత్‌లపై దృష్టిపెట్టాలని ప్రధాని మోదీ తమ పార్టీ ఆఫీస్ బేరర్లను కోరారు.

# అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి అడుగులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ అధినేత జగన్ ముందుకెళ్తున్నారు. వై నాట్ 175 నినాదంతో అడుగులు వేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థులు మార్పులు చేర్పులు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకూ అసెంబ్లీతో పాటు పార్లమెంట్ స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏడు దశల్లో 65 మందికి పైగా అభ్యర్థులను మార్పులు చేర్పులు చేసిన సీఎం జగన్.. పార్లమెంట్ స్థానాల పరిధిలో ఇద్దరు అభ్యర్థులను కొనసాగిస్తూనే 14 మందిని కొత్తవారిని ఇంచార్జిలుగా నియమించారు. ఇక అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మిగతా వాటిపై ఫోకస్ పెట్టారు సీఎం జగన్ మోహన్‌రెడ్డి. ఇప్పటివరకు రాష్ట్రంలోని అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో ఏడు దశల్లో 65 మందిపైగా అభ్యర్థులను మార్పులు చేశారు. ఇక పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో 16 మందిని ఇప్పటికే ఫైనల్ చేసిన సీఎం జగన్.. ఇప్పటి వరకు నియమించిన 16 స్థానాల్లో 14 మందిని కొత్తవారిని నియమించగా రెండు పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో సిట్టింగ్ లకు అవకాశం కల్పించారు.

తిరుపతి నుంచి సిట్టింగ్ ఎంపీ గురుమూర్తిని, చిత్తూరు నుంచి సిట్టింగ్ ఎంపీ రెడ్డప్పను కొనసాగిస్తూ వారిని అభ్యర్థులుగా ప్రకటించారు. ఇప్పటివరకు అభ్యర్థుల ఎంపిక విషయంలో సీరియస్‌గా కసరత్తు చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెండింగ్‌లో ఉన్న అన్ని స్థానాలను త్వరలోనే పూర్తి చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే జిల్లాల వారీగా నివేదికలు తెప్పించుకుని పార్లమెంట్ సెగ్మెంట్, అసెంబ్లీ సెగ్మెంట్స్ పరిధిలో అభ్యర్థుల ఎంపిక కోసం ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ సెగ్మెంట్స్ పరిధిలో సిట్టింగుల పనితీరు,ఎమ్మెల్యేలతో సఖ్యత, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమీకర ణాల ఆధారం గా అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ పెట్టారు. అందులో భాగం గానే మిగతా 9 పార్లమెంటు స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎంపిక కోసం అనౌన్స్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు వైసీపీ అధినేత జగన్.

**ఆయా పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులు..?**

ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 25 లోక్ సభ స్థానాలున్నాయి. ఇప్పటివరకు వైఎస్సార్సీపీ ప్రకటించిన 16 పార్లమెంట్ల పరిధిలో 14 మంది అభ్యర్థులను కొత్త వారిని నియమించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ఇక త్వరలో ప్రకటించబోయే తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో రెండు సిట్టింగులకు అవకాశం ఇవ్వనున్నారు. అందులో ఒకటి కడప వైఎస్ అవినాష్ రెడ్డి కాగా, రెండోది రాజంపేట నుంచి మిధున్ రెడ్డి. మళ్ళీ సిట్టింగ్‌లుగా అదే స్థానాల్లో బరిలో ఉండబోతున్నారు. ఇక మిగతా ఏడు స్థానాల్లో కొత్త వారిని నియమించాలని కసరత్తు చేస్తున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి.

ఇక పెండింగ్‌లో ఉన్న అనకాపల్లి పార్లమెంటు స్థానంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ లేదా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా ఉన్న అడారీ ఆనంద్ సోదరి రమ, లేదా డాక్టర్ విశ్వనాథ్ బరిలో దింపేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇక విజయనగరం పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి బొత్స మేనల్లుడు శీను లేదా సిట్టింగ్ ఎంపీగా ఉన్న చంద్రశేఖర్‌ను పోటీ చేయించాలని చూస్తున్నారు. విజయ నగరం పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు మజ్జి శ్రీను సుముఖంగా లేకపోవడంతో పాటు ఆయన ఎమ్మెల్యే గా పోటీ చేయాలని భావిస్తున్న కారణంగా బెల్లన చంద్రశేఖర్ కు మరోసారి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉంది. ఇక అమలాపురం నుంచిమంత్రిగా ఉన్న విశ్వరూప్ లేదా సిట్టింగ్ ఎంపీగా ఉన్న అనురాధను బరిలో దింపేందుకు కసరత్తు చేస్తున్నారు సీఎం జగన్. చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా పేరు కూడా పరిశీలనలో ఉంది. ప్రస్తుతం విశ్వరూప్ అమలాపుం ం ఎమ్మెల్యేగా ఉన్న నేపథ్యంలో ఆయన్ను బరిలోకి దింపాలని బావిస్తున్నారు. లేని పక్షంలో సిట్టింగ్ ఎంపీగా ఉన్న చింతా అనురాధను మళ్ళీ పోటీ చేయించే అవకాశం ఉంది.

## హస్తం గూటికి ఈటల.?

**- కరీంనగర్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ..?**

**- కాంగ్రెస్ గూటికి చేరిన మహేందర్ రెడ్డి..**

**- గత పది రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరికలు**

**తరంగాలు/ హైదరాబాద్:** ఈటెల కాంగ్రెస్ దళంలో చేరుతున్నారనే ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ గాలి బాగా వీస్తుంది.. పదేళ్ల బిఆర్ఎస్ సర్కార్ చూసిన ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూద్దామని డిసైడ్ అయ్యి.. ఆ అవకాశం ఇచ్చారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఎన్నికల హామీలను అమలు చేస్తూ.. గత ప్రభుత్వ లోపాలను బయటపెడుతోంది. ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ పై పూర్తి నమ్మకం వచ్చింది. పలు వాటిల్లో కాస్త విమర్శలు వస్తున్నప్పటికీ ప్రజలకు ప్రభుత్వం మంచి చేస్తుందనే అంత నమ్ముతున్నారు. ఇక మిగతా పార్టీల నేతల్లో అదే నమ్మకం కలిగి..ఆయా పార్టీలకు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ముఖ్యంగా గత పది రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఇక ఇప్పుడు బిజెపి కీలక నేత ఈటెల రాజేందర్ కూడా కాంగ్రెస్ గూటికి రాబోతున్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. దీనికి ప్రధాన కారణం.. గులాబీ పార్టీ నుంచి బయటకు వచ్చిన పట్నం మహేందర్ రెడ్డితో మైనంపల్లి హనుమంతరావులతో ఈటెల సమావేశం అవ్వడమే. గత



ప్రభుత్వంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన పట్నం మహేందర్‌రెడ్డి.. నిన్న కాంగ్రెస్ గూటికి చేరారు. ఈయనతో పాటు ఈయన భార్య, అలాగే మాజీ హైదరాబాద్ మేయర్ బొంతు రాంమోహన్, తదితరులు నిన్న కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డికి మంచి ట్రీట్ ఇచ్చారు మైనంపల్లి హనుమంతరావు. అయితే వీరి పార్టీకి ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. దీంతో ఈటల రాజేందర్ త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అంతేకాదు కరీంనగర్ ఎంపీగా కూడా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తారని తెలుస్తోంది. మరి ఈటెల నిజంగానే కాంగ్రెస్‌లో చేరతారా..? లేక మరికొద్ది రోజులు వెయిట్ చేస్తారా అనేది వేచి చూడాలి.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారా..?

**తరంగాలు/ హైదరాబాద్ :** సైబర్ క్రైమ్.. నిత్యం ఈ మాటలు ఎక్కడో అక్కడ మనకు వినిపిస్తూనే ఉంటాయి. మనకు కలిసే వారిలో ఎవరో ఒకరు దీని బారిన పడినవారే. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల చేతుల్లో బలైనవారే. తీరా డబ్బు పోయాక లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్‌లకు పరుగులు తీయడం సర్వసాధారణంగా మారిపోయింది. గత ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ కన్నా సైబర్ నేరాలు 70శాతం పెరిగాయని డీజీపీ రవిగుప్తా స్వయంగా చెప్పారు.. వాటి నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని చెబుతున్నారు. అందుకోసం సైబర్ నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు తీసుకున్నారు. ప్రజల్లో అవగాహన తెస్తున్న నిత్యం కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. సో, అలాంటి సమయంలో బాధితులకు అండగా ఉండాలని అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. సైబర్ మోసాల్లో బాధితులు పోగొట్టుకున్న డబ్బును నగర సైబర్ క్రైమ్ పోలీసులు రోజుల వ్యవధిలోనే తిరిగి రాబట్టడంలో సక్సెస్ అయ్యారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 2024 జనవరిలో 63 కేసుల్లో రూ. 2.53కోట్లు బాధితుల బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేశారు. గుజరాత్ తర్వాత ఇక్కడే అది సాధ్యం అయ్యింది. గతంలో సైబర్ కేసుల్లో పోగొట్టుకున్న డబ్బు రికవరీ అసాధ్యంలా మారేది. ఈ తరహా నేరాల్లో రికవరీ చేసేందుకు గుజరాత్ పోలీసులు అనుసరిస్తున్న విధానంపై సైబర్ క్రైమ్ పోలీసులు అధ్యయనం చేశారు. సైబర్ ఫిర్యాదులకు 1930 కాల్ సెంటర్ ఉండడం, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రధానంగా




ఆన్ లైన్ మోసాలపైనే పనిచేస్తుండడంతో రికవరీ వేగంగా జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నిందితుల బ్యాంకు ఖాతాలను ఎన్సీఆర్పీ, జాతీయ సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పోర్టల్ ద్వారా పోలీసులు స్తంభింపజేస్తారు. నిందితులు బాధితుల డబ్బును ఇతర ఖాతాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీలోకి మార్చడం వంటివి చేస్తుంటారు. ఈ నేపథ్యంలో మోసం జరిగిన వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని, అలా చేస్తే బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసి డబ్బు ఇతర ఖాతాలకు మళ్లకుండా చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేశాక దర్యాప్తు అధికారి సాయంతో బాధితుడు సంబంధిత న్యాయస్థానంలో సీఆర్పీసీ 457 సెక్షన్ ప్రకారం పిటిషన్ దాఖలు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ బర్త్ డే విషెస్

**తరంగాలు/ హైదరాబాద్:** అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్షాసన సభ్యుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, 10 సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి.. 40 సంవత్సరాలు రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో తన పాత్రను పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి.. కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి.. తెలంగాణ పునర్నిర్మాణంలో వారి పాత్ర పోషిస్తూ.. ప్రతిపక్ష నాయకుడిగా సభను సజావుగా నడవడానికి.. తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి.. వారికి పూర్తి స్థాయిలో దేవుడు శక్తినివ్వాలని.. కోరుకుంటున్నా అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజకీయాలను కలుషితం చేసిన జగన్




– మొదటి పేజి తరువాయి

సందిగ్ధంలో పడ్డారని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు నిర్వహించిన 'రా కదలి .. రా' బహిరంగ సభలో బాబు మాట్లాడారు. రాజకీయాలను కలుషితం చేసి వ్యక్తి జగన్ చిల్లర రాజకీయాలు మానుకుని గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకో సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సంపద సృష్టించి ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్‌ను అందిస్తానని అన్నారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి నియమకాలను చేపడుతామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేంతవరకు మూడువేల రూపాయలు అందిస్తానని అన్నారు. నాకు విజన్, జగన్‌కు జైలుకు( ప్రిజనరీ) పోవడం తెలుసని వ్యంగ్యంగా వ్యాఖ్యనించారు. రాజకీయ రౌడీలకు ఖబద్దారంటూ హెచ్చరించారు. వాలంటీర్ల వ్యక్తులకు వ్యతిరేకం కాదు. ప్రజలకు సేవ చేస్తే అభినందిస్తా .కాని జగన్‌కు సేవలందిస్తే సహించబోమన్నారు.

**ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు**

ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు...స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజలను చూడు. జగన్ నీకు ఇవే చివరి రోజులు. పర్చూరు సభను చూస్తే నీకు రాత్రులు నిద్ర రాదు. నీ డబ్బు సంచులు.. నీ దౌర్జన్యాలు...నీ అధికార దుర్వినియోగం...అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి... పోయే ప్రభుత్వాన్ని మోస్తే... మునిగిపోయేది మీరే. చట్టాన్ని గౌరవించండి. ఖాకీ దుస్తులు వేసుకున్న మీరు మళ్లీ ప్రజల మన్ననలు పొందేందుకు పని చేయాలి. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా... పిచ్చి జగన్ రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు... అలాంటి బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు... మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్ములను అడ్డుకుంటాడు కాళ్లు పట్టుకుంటాడు... ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్ , శ్యాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలి పెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలి" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

## ఇది హ్యాక్ అవదని చెప్తున్న శాస్త్రవేత్తలు..!



**డెస్క్ :** కాంతితో పనిచేసే కొత్త కంప్యూటర్ చిప్‌ను పెన్సిల్వేనియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీని ద్వారా కృత్రిమ మేధ పద్ధతులను అభివృద్ధి చేసి డాటా బదిలీ వేగవంతంగా, మరింత సామర్థ్యంతో చేయొచ్చని వారు చెప్తున్నారు. సిలికాన్-ఫొటోనిక్(సిఫ్) చిప్‌గా పిలిచే ఈ సరికొత్త చిప్ కాంతిని ఉపయోగించుకొని లెక్కలను వేగంగా నిర్వహిస్తుంది. బహుళ సంఖ్యలను ఒకేసారి గుణకారం చేసేందుకు వీలుగా, హ్యాక్ చేయలేని విధంగా ఈ చిప్‌ను రూపొందించారు. ఈ చిప్‌లు గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థానాన్ని భర్తీ చేయవచ్చని అసోసియేట్ ప్రొఫెసర్ ఫిరూజ్ తెలిపారు. కాంతితో పనిచేసే ఈ చిప్‌ల వల్ల డాటా భద్రంగా ఉంటుందని సైంటిస్టులు చెప్తున్నారు. ఈ పరిశోధన వివరాలు నేచర్ ఫొటోనిక్స్‌లో ప్రచురితమయ్యాయి.

## క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక దంపతుల ఆత్మహత్య



**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించలేక భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇరుగు పొరుగు వారు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపట్టారు. కీసర గ్రామానికి చెందిన సురేశ్ కుమార్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల అప్పుల భారం ఎక్కువ కావడంతో దంపతులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. పిల్లలను బంధువుల ఇంటికి పంపించి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.. సురేష్ స్వస్థలం లాలాపేట్, మారెడ్ పల్లి ప్రాంతానికి చెందిన భాగ్యతో వివాహమైంది. ఇద్దరు పిలలతో కలిసి కీసరలో స్థిరపడ్డారు. ప్రైవేట్ ఉద్యోగం చేసే సురేష్ కుటుంబ భారంతో అప్పులు పెరిగాయి. దీంతో క్రెడిట్ కార్డు ద్వారా మరింత లోన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే క్రెడిట్ కార్డుకు సంబందించిన అధికారులు ఇంటికి వచ్చి బిల్ కట్టమని ఇబ్బంది పెట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు దంపతులు. స్థానికంగా ఉన్న ఇరుగుపొరుగు వారి ముందు తమ పరువు పోయిందని మానసికంగా కృంగిపోయిన సురేష్ దంపతులు.. ఇద్దరు పిల్లలను అమ్మమ్మ ఇంటికి పంపించి పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్‌కు చేరుకుని విచారణ చేపట్టారు.

## ఖమ్మం ఖిల్లాను సందర్శించిన తుమ్మల యుగంధర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఖిల్లా :** స్థానిక 38 వ డివిజన్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం కిలాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఖిల్లా పైన వున్న జపర్ భావి అభివృద్ధి పనులను పరిశీలించి, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,నిర్మాణ పనులు వేగంగా జరిపించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ నాలుగు వందల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించిన ఖిల్లాను సందర్శించడం ఆనందంగా వుందని,ఇలాంటి చారిత్రక కట్టడాలను కాపాడుకుని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిది, ఖిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,భవిష్యత్తులో ఖమ్మం ఖిల్లాను ఒక మంచి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించి ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్,మహ్మద్ అశ్రీఫ్,యండి.ఖాదర్ బాబా,సేవాదళ్ గౌస్,ముఖీం,సర్దార్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**తరంగాలు/కేసముద్రం:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్, పెనుగొండ మరియు ఉప్పరపల్లీ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేసినట్లు పీజీ హెచ్.ఎం.బండారు నరేందర్ తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలనలో బాగంగా ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన రికార్డులు పరిశీలించి విద్యార్థు లకు మరియు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు ఎ. మధు, కే.శ్రీహరిలు అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్

- ఏపీకి రాజధాని పేరుతో మూడు ముక్కలాటడిన జగన్
- విశాఖ రాజధాని అంటూ వేల కోట్ల భూములు కొట్టేశారు
- తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**తరంగాలు/విశాఖపట్నం:** ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం విశాఖ పెందుర్తి నియోజకవర్గం, పురుషోత్తపురంలో, శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభల్లో నారా లోకేష్ ప్రసంగించారు. ఏపీకి రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాటలాడారని మండిపడ్డారు. విశాఖ రాజధాని అంటూ వేల కోట్ల భూములు కొట్టేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాను మూడు కుటుంబాలు అవినీతి మయంగా చేశారని.. వాటిలో ఒకటి మంత్రి బొత్స సత్యనారాయణ. రెండు విజయసాయిరెడ్డి, మూడు వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలని చెప్పారు.. వీళ్లంతా ఎక్కడ భూములు దొరికినా, గనులు దొరికినా దోచేస్తారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను టీడీపీ కాపాడుకుంటుందని చెప్పారు. విశాఖకు ఇచ్చిన ఏ హామీలను వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. విశాఖలో ఉన్న భూములను సైతం కబ్జా చేస్తున్నారని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తానన్నాడని.. ఇంతవరకు ఈ పని కూడా జగన్ చేయలేదని చెప్పారు. యువతకు ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడని.. ఏపీలో ఉన్న పరిశ్రమలు కూడా పోయే పరిస్థితికి తీసుకొచ్చాడని ధ్వజమెత్తారు. రుషికొండలో రూ.500 కోట్లతో ఒక ప్యాలెస్ కట్టుకున్నారని చెప్పారు.



## మేడారంలో తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభం



**తరంగాలు/ ములుగు :** సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా శనివారం మేడారంలో మంత్రి సీతక్క ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరకు గతంలో కంటే రెట్టింపుగా 6వేల ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్‌టీసీ సిబ్బంది ఓపికతో బస్సులు నడపాలని, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రయాణం చేసే భక్తులు సంతోషంగా వచ్చి వెళ్లేలా చూడాలని కోరారు. పైసా ఖర్చు లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఏర్పాటు చేశారని తెలిపారు.

## నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎల్‌వీ-ఎఫ్ 14

- విపత్తులను ముందే పసిగట్టి హెచ్చరించవచ్చు



**తరంగాలు/ తిరుపతి:** వాతావరణ పరిస్థితులను మరింత మెరుగ్గా అధ్యయనం చేసే ప్రక్రియ ఇప్పుడు మరింత సులువు కానుంది. ఇన్‌శాట్-3డీఎస్ అనే కొత్త వెదర్ శాటిలైట్‌ను భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది. ఈ ఉపగ్రహాన్ని మోసుకొనిఎస్ఎల్‌వీ-ఎఫ్ 14 నింగిలోకి దూసుకెళ్లింది. 2275 కిలోల బరువుగల ఈ ఉపగ్రహాన్ని ఎస్ఎల్‌వీ-ఎఫ్ 14 రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనుంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైతే వాతావరణ పరిస్థితులను మరింత మెరుగ్గా తెలుసుకోవచ్చు. భూమి, సముద్ర ఉపరితల మార్పులపై అధ్యయనానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. తద్వారా విపత్తులను ముందే పసిగట్టి హెచ్చరించవచ్చు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

- సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



**తరంగాలు/ హైదరాబాద్:** ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇక నుంచి నిరంతర ట్రాఫిక్ నియంత్రణ చర్యలను తీసుకుంటామని తెలిపారు. పార్కింగ్ ఆక్రమణలు, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూల్స్ ఫాలో కాకుంటే చలన్ వేసి ముక్కుపిండి వసూల్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. రూల్స్ అతిక్రమిస్తే ఎవ్వరిని వదలే ప్రసక్తే లేదన్నారు. గూడ్స్ వెహికిల్స్ వల్ల ట్రాఫిక్ ఎక్కువవవుతుందని.. వాటికి కేటాయించిన సమయంలో మాత్రమే రావాలని సూచించారు. మిగతా సమయంలో వస్తే చలన్స్ వేస్తామన్నారు. ట్రాఫిక్‌పై కొత్త రెగ్యులేషన్స్ తెబోతున్నామని.. ట్రాఫిక్ లెస్ సిటీగా హైదరాబాద్ మారనుందని తెలిపారు. ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ మంత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్బన్ ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కలిపిస్తున్నామని తెలిపారు. వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 150 కార్యక్రమలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు 35వేల మంది హాజరయ్యారన్నారు. ఇంటి నుంచి బయటకొస్తే సేఫ్‌గా మళ్లీ వెళ్లాలని అన్నారు. వాహనాలను ఓవర్ రాష్ డ్రైవింగ్ చేసి ఇంట్లోవారికి శోకం మిగల్చవద్దని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ఫాలో అవుతూ హైదరాబాద్ నగరం పేరు కాపాడుదామన్నారు. రోడ్లపై రూల్స్ ఫాలో కావాలని.. హైదరాబాద్ ప్రజలు మంచి వాళ్లుగా పేరు పొందాలని సూచించారు. వాహనాలను భయం లేకుండా డ్రైవ్ చేయాలని.. రూల్స్ ఫాలో అవ్వాలని చెప్పారు. ట్రాఫిక్ అనేది జీవనది అని పోలీసులు నిరంతరం కష్టపడుతూనే ఉంటారని చెప్పారు. మనం చంద్రమండలంపై ప్రతిభ చూయించుకోగలుగుతున్నాం.. కానీ ట్రాఫిక్ రూల్స్ ఎందుకు ఫాలో కావడం లేదని వాహనదారులను ప్రశ్నించారు. ఒక్కరి తప్పుతో ట్రాఫిక్ వల్ల అందరం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.


## పోస్ట్ ఆఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**తరంగాలు / నర్సంపేట**

నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ పథకాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ యస్.వి.యల్. ఎన్ రావు మరియు పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆదేశానుసారం పోస్టు మాస్టర్ దార్ల రాజేందర్ మాట్లాడుతూ.. పోస్టు ఆఫీసు లో అనేక రకాల పథకాలు అత్యధిక వడ్డీ రేట్లను కలిగి ఉన్నాయని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ పథకాలు సేవింగ్స్ ఖాతా, రికరింగ్ డిపాజిట్లు, టర్మ్ డిపాజిట్లు,బాలికలకు సుకన్య ఖాతాలు(0-10సం) మరి యు అబ్బాయిలకు పి.పి.యఫ్ ఖాతాలు (0-10సం) సీనియర్ సిటిజన్స్ కోసం ఖాతాలు, మహిళ లకు మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలు, కే.వి.పి ఖాతాలు, అనేక రకాల ఇన్సూరెన్స్ సౌకర్యం అందిస్తున్నాయి. ఈ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి పోస్టల్ సిబ్బంది ఇంటింటి ప్రచారం చేస్తున్నారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాల కోసం పోస్ట్ ఆఫీసుని సందర్శించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్స్ సురేష్, రాజన్, వీరభద్రయ్య, సురేష్,సంపత్, అనూష,కృష్ణ కిషోర్, శ్రీకాంత్, నాగేందర్,రవి, శాబుద్దిన్ పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 284వ రోజు అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , ఒంగోలు జిల్లాకు చెందిన ఫణి జ్ఞాపకార్థంగా హేమ చేయూత ఫౌండేషన్ సహకారంతో బస్తీ బడి , న్యూ శాయంపేట, హనుమకొండలో ఉన్న 100 మంది చిన్నారులకు 284వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి , శ్రీకాంత్ , శ్రినిధ్ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ ,చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ లు పాల్గొనడం జరిగింది.

## పీచు మిఠాయిపై నిషేధం..



**చెన్నై:** పీచు మిఠాయి పేరు వినగానే పిల్లలు ఎగిరి గంతులేస్తారు. పెద్దలు కూడా ఈ మిఠాయిని తినేందుకు ఆసక్తి చూపుతారు. అలా నోట్లో వేసుకోగానే కరిగిపోతోంది పీచు మిఠాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టపడే ఈ పీచు మిఠాయిపై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు వ్యాప్తంగా పీచు మిఠాయి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ వెల్లడించారు. పీచు మిఠాయి తయారీకి ఉపయోగించే వాటిలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని, అందుకే దీన్ని నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిశోధనల్లో భాగంగా పీచు మిఠాయిల్లో రోడమైన్-బీ అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీన్ని పీచు మిఠాయిల్లో వినియోగిస్తున్నట్లు తేలింది. సాధారణంగా ఈ రోడమైన్ బీని ఇండస్ట్రీయల్ డైగా పిలుస్తారు. దీన్ని ఎక్కువగా దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీన్ని ఉపయోగించడం వల్ల దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. రోడమైన్-బీ అనే కెమికల్ మన శరీరంలోకి వెళ్తే.. కిడ్నీ, లివర్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. అంతేకాకుండా అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ క్రమంలో తమిళనాడులో పీచు మిఠాయిపై నిషేధం విధించారు. పీచు మిఠాయి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖ మంత్రి హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సుబ్రమణియన్ ఆదేశించారు.

## మండల సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో తేజస్వినికి...ప్రథమ స్థానం



**తరంగాలు/కేసముద్రం:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌సిఈ ఆర్‌టి, డిఈఓ మహబూబాబాద్ ఆదేశాల తో ఎఫ్‌పిఎస్‌టి మరియు టిబిఎస్‌ఎఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్‌ఎస్ కేసముద్రం (స్టేషన్) పాఠశాలలో నిర్వహి ంచిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జెడ్ పి హెచ్ ఎస్. కల్వల పాఠశాలలో 9వ తరగతి (ఇ. మీ )చదువుతున్న కడారి తేజస్విని , ప్రథమ స్థానం లో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తెలియజేశారు. ఈనెల 20వ తారీకు నా జరగబోయే జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనబోతుంది. భౌతిక శాస్త్రం మరియు జీవశాస్త్రం సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాసి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడడం పై పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు చీకటి వెంకట రామనరసయ్య, రాగి బిక్షపతి వేముల నాగేందర్ మరియు ఉపాధ్యాయ బృందం తేజస్విని అభినందించింది.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఏనుమాముల సిఐ పి కిషన్





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ కాశిబుగ్గ ప్రాంతంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నందు శనివారం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ) పుల్యాలా కిషన్ ఆధ్వర్యంలో జన నిర్ణయం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజం లో మీడియా వార్తల సేకరణ లో అగ్రస్థానంలో ఉందని,నిజాన్ని నిర్భయంగా చూపడం లో డిజిటల్ మీడియాకు సాటి లేదని నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా,వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో జన నిర్ణయం తెలుగు దినపత్రిక రిపోర్టర్ కాశీబుగ్గ ఏరియా రిపోర్టర్ పెండెల శ్రీనివాస్,బవండ్లపల్లి కిరణ్ నవతెలంగాణ రిపోర్టర్, హన్మకొండ విజయ్ సిపిఎం పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి: హెచ్ఎం కోట కనకయ్య



**తరంగాలు/కేసముద్రం:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శనివారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం. కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం.కనకయ్య అభినందించారు. కార్యక్రమంలో డీఈవో గా బి.అభినయ్, ఎంఈఓ గా కె.డేవిడ్ రాజ్, హెచ్ఎం గా జె.కళ్యాణ్ రామ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.


## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తరంగాలు/తొర్రూరు:** తొర్రూరు మండల పార్టీ ఆఫీసు ఆవరణలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తొర్రూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ తొర్రూరు మున్సిపల్ చైర్ పర్సన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి. మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్ మరియు తొర్రూరు పట్టణ వివిధ వార్డు కౌన్సిలర్లు, అధ్యక్షులు మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు ,అధ్యక్షులు, మాజీ సర్పంచులు,యువత, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న... అక్రమ ఇసుక రవాణా

- **ట్రాక్టర్లతో వందల ట్రిప్పులు అక్రమ ఇసుక రవాణా**
- **కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**




**తరంగాలు న్యూస్ తొర్రూర్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలోని మండలాల మరియు గ్రామల శివారులో నీ ఆకేరు వాగులో నుండి అక్రమంగాఇసుక తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. సాధారణంగా ఇల్లు నిర్మాణదారులు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే చలానా చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు ఇసుక అమ్ముతూ.... మధ్యతరగతి, నిరుపేద కుటుంబాల దగ్గర నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఆకేరు వాగు కు అతి దగ్గరలో ఉన్న తండాలలో గ్రామాలలో పెద్ద మొత్తంలో ఇసుక డంపింగ్లు ఏర్పాటు చేసుకుని ఆకేరు వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలతో ఇసుక ట్రాక్టర్లు తిరుగుతున్న కానీ వివిధ శాఖల అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ,మైనింగ్, పోలీస్అధికారులు చర్య తీసుకుని అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **కేకు కట్ చేసి బీఆర్ఎస్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రావు**





**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి :** నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోనీ వైదేహి టౌన్ షిప్ లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ సభ్యులంతా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, విజయపథంలో ఎల్లప్పుడూ ముందుకెళ్లాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గ%శీ%పూడి నారాయణ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీబ్అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీపీ బాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షం గౌడ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు షెహనాజ్ బేగం, పట్టణ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, కార్యదర్శి పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపీపీ జానయ్య, అబ్దుల్ కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాస రావు,వడ్డేపల్లి శ్రీనివాస్,మన్నెం శ్రీనివాస రెడ్డి,పశ్య శ్రీనివాస్ రెడ్డి, భీమ్ లా నాయక్,మాజీద్,ఐల వెంకన్న, బాసాని గిరి, ఆయిల్ శ్రశ్రీను, శ్రవణ్ రెడ్డి, గోవింద రెడ్డి, నాయకులు చంటి,నల్లగ%శీ%తుల నాగభూషణం,యేసు, మిర్యాల మధుసూదన్,పండగ క్రాంతి,సచిన్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు,మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దుండిగల శ్రీనివాస్, పేరాల కృపాకర్ రావు, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు,చింతల వెంకటేశ్వర్లు, కొండారపు బ్రదర్స్,అంజి,కామిశెట్టి శ్రీను, చామర్తి వెంకటేశ్వర్లు,అలగుబెల్లి నాగరాజు,వీర నాయక్,రాము, ప్రభాకర్ రావు,రామవతరం, రామసింగ్, రవీందర్ నాయక్ మాలవత్, పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దినేష్ యర్రమల్లా,తీరంశెట్టి కోటేశ్వర రావు,కిషన్ నాయక్,వినోద్, అసీమ్, శేఖర్,జక్క నాగేశ్వర రావు, పద్మయ్య, బిక్షా నాయక్, రవి నాయక్, సంజీవ రెడ్డి, సురేష్ నాయక్, సింగన్న,ముత్తయ్య, శ్రీహరి,సైదా నాయక్, చదుర్ల శ్రీనివాస్, తుమ్మల ఏడుకొండలు, గౌతం,వాజీద్, గంగాధర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చేయడం బీసీ కులాలకు ఎంతో మేలు

- **కేసముద్రం మండలం పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**తరంగాలు/కేసముద్రం:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగననకు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జ్యోతి రావు పులే విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఈ సందర్భంగా మాట్లాడుతూ, పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు చిన్నచూపు చూసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 70 రోజుల్లోనే బీసీలకు పెద్దపీట వేస్తూ బీసీ కుల గణన చేయాలని ఆమోదించడం అసెంబ్లీలో చాలా సంతోషకరమైన విషయం అని ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదములు చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్,మాజీ జెడ్పిటిసి కదిరే సురేందర్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గం ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫి ఖాన్, దమరకొండా ప్రవీణ్, చిలువెరు సమ్మి గౌడ్ వసంతరావు,వోలం రమేష్,మాసాడి శ్రీనివాస్,తరాల సుధాకర్,ఎండి నవాజ్ అహ్మద్, చిట్ల సంపత్, చిట్ల రవి, బైరు వెంకన్న,బొడ విక్కి,నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకటరెడ్డి,కొండ సురేష్,కమల్,ఎండీ సమీర్, యశ్వంత్ గౌడ్,బన్నిశెట్టి వెంకటేష్,పబ్బతి సారంగం, పందిరి రాజు,ఎండీ నురి, యుగెందర్,దితరులు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన ఎస్సై వంశీధర్



- **గొల్ల, కుర్మల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**
- **కమ్యూనిటీ భవనాలు నిర్మించాలి**
- **గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి**
- **జిఎంపిఎస్ మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ యాదవ్...**

**తరంగాలు/కేసముద్రం:** గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర డైరీని కేసముద్రం మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు రామకృష్ణ యాదవ్,మహేష్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని, మొదటి విడతలో గొర్రెల పంపిణీ చేసిన గత ప్రభుత్వం రెండవ విడతలో పూర్తిస్థాయి లో చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల కోసం డీడీలు కట్టిన వారికి ముందుగా గొర్రెలు అందజేసి అర్హులైన వారందరికీ గొర్రెల పంపిణీ పూర్తి చేయాలని కోరారు. గొర్రెల పంపిణీ ద్వారా దళారులే బాగుపడుతున్నారని నగదు బదులు చేపపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, 50 ఏళ్ల నిండిన గొల్ల, కుర్మలకు పింఛన్ అందించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ. 15 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తరాల వీరేష్, కొల్లూరి మధుకర్, ఏసల్ల సత్యనారాయణ, కుమారస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



**పినపాక/తరంగాలు:** పినపాక మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆదేశానుసరం తెలంగాణ రాష్ట్ర ప్రదాత, జన హృదయ నేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలు ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం జరిగింది. ఆ తెచ్చుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తగిన రీతిలో అమలుపరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత దేశంలో ఒక కేసీఆర్ కి దక్కుతుంది తప్ప మరెవరికి ఉండదని అట్లనే కెసిఆర్ కి ఆ శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని వారు ఆయురారోగ్యాలతో ఉండి ఈ రాష్ట్రాన్ని మరల ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర ప్రజలందరినీ వేడుకుంటూ పినపాక బిఆర్ఎస్ పార్టీ తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు

- శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి
- తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్





**తరంగాలు న్యూస్ తొర్రూరు:** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.సంజీవ్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వర్కింగ్ జర్నలిస్టులు సిఐ సంజీవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ వ్యాపారాలు, దందాలను అరికట్టేందుకు పోలీసులకు మీడియా సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధమైన పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. నేరాల నియంత్రణ లో జర్నలిస్టులు పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు.

**మునిసిపల్ కమిషనర్‌ను కలిసిన జర్నలిస్ట్లు**

తొర్రూరు మునిసిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శాంతి కుమార్‌ను డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తానని చెప్పిన మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్లు వేర్పుల మహేష్, వీరాంజనేయులు, శేఖర్, సారయ్య, సోమేష్, దిలీప్, మురళి, రమేష్,మహేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన మట్టేవాడ పోలీసులు






**తరంగాలు/వరంగల్ టౌన్:** రేగొండ మండలం పొనుగోండ్ల గ్రామానికి చెందిన గంపల లచ్చమ్మ దారి తప్పి నగరానికి చేరిట్లుగా మట్టేవాడ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ విజేందర్ కు సమాచారం రావడంతో సదరు దారి తప్పి వచ్చిన సదరు వృద్దురాలిని కానిస్టేబుల్ విజేందర్ చేరదీసి వృద్దురాలికి భోజనం అందిందించి, రాత్రి వేళ స్థానిక సఖి సెంటర్ ఆశ్రయం కల్పించి నేడు వృద్దురాలి బంధువులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ స్టేషన్ వచ్చిన వృద్దురాలి మనవడికి మట్టేవాడ పోలీసులు వృద్దురాలిని అప్పగించారు.. దారి తప్పి నగరానికి చేరిన వృద్దురాలిని చెరదీసి బందువులకు అప్పగించడంలో చొరవ చూపిన కానిస్టేబుల్ విజేందర్ ను వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు గోపి, పవన్ కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

# రెండు లక్షల ప్రమాద బీమా అందజేత

- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్



**తరంగాలు/మహబూబాబాద్:** కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామము బోదాస్ మధు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మరణించగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నందున, బీమా పథకం కింద 2,00,000/- లక్షల రూపాయలు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్. భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా డి సి సి అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, మాజీ పి సి సి సభ్యుడు దసురు నాయక్ చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది.

# వన్య ప్రాణులను వేటాడితే కేసులు తప్పవు ఎఫ్డిఓ





**పినపాక/తరంగాలు:** వన్యప్రాణులను వేటాడితే కేసులు తప్పవని ఎఫ్డిఓ సయ్యద్ మక్సుద్ మొహిద్దిన్ హెచ్చరించారు. శనివారం మణుగూరు సబ్ డివిజన్ అటవీ ప్రాంతలో వలస ఆదివాసి గ్రామాల్లో వన్యప్రాణులను వేటాడేందుకు ఉపయోగిస్తున్న బాణాలు, విల్లులు ఉచ్చులు, విద్యుత్ తీగలు అటవిశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఆయుధాలను ఎఫ్డిఓ పరిశీలించారు. ఆదివాసి గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అడవి శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రేంజర్ వాలియ, ఏడూళ్ల బయ్యారం ఎఫ్ఆర్ఓ తేజస్విని, అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ రమేష్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్ వెంకటలక్ష్మి నాగరాజు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగ్దేవిలో బీటెక్ 23లో పూర్తిచేసిన విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమం




**తరంగాలు /సంగెం:** ఖిలా వరంగల్:బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు కళాశాల ఆవరణంలో బి. టెక్ డిగ్రీ (2019-23) పూర్తి చేసిన విద్యార్థులకి స్నాతకోత్సవ కార్యక్రమం (గ్రాడ్యుయేషన్ డే -24) %ం% పూర్వ విద్యార్థుల సమ్మేళనం (అల్యూమిని మీట్ ) కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా . రీతూ శర్మ (హెడ్ అఫ్ ఆపరేషనల్ ఎక్సలెన్స్ %ం% యూనివర్సిటీ రిలేషన్స్ బ్రిలియ , న్యూ జెర్సీ , యు.ఎస్.ఎ ) మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్షన్ని ఎంచుకొని క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ రోజు పట్టా పొందిన విద్యార్థులు నిరూపణ చేసారని అన్నారు.ఇక్కడ చదివిన విద్యార్థులకి దేశ విదేశాలలో మంచి గుర్తింపు ఉందని అన్నారు. విశిష్ట అతిథి శకుంతల కాసరగడ్డ ఫౌండర్స్ ల్యాబ్ సీఈఓ /స్టూడెంట్ ఇన్నోవాషన్స్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య నేటి సామజిక మానవ అవసరాలకు అనుగుణంగా దేశంలో సాఫ్ట్వేర్ అభివృద్ధికి ఇంజనీరింగ్ విద్యార్థులు కృషి చేస్తున్నారని అన్నారు, అలానే ఇక్కడ చదివిన విద్యార్థులు అనేక దేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.హెచ్ నరసింహా రెడ్డి , కళాశాల సెక్రెటరీ డా. దేవేందర్ రెడ్డి , డైరెక్టర్ డా. వాణి దేవి , వాహిని దేవి , ప్రిన్సిపాల్ డా. ప్రకాష్, డా. ప్రసాద్ రావు, వైస్-ప్రిన్సిపాల్ తిరుపతి రావు, డీన్ అఫ్ ప్లేసెమెంట్స్ డా. ఎస్ ఎస్ వి ఎన్ శర్మ, డీన్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ డా. శశిధర్ వివిధ విభాగాల ఆధిపతులు, కార్యక్రమ నిర్వాహకులు సంతోష్, సలీం, విజయ్ విద్యార్థులు, తల్లితండ్రులు, అధ్యాపకులు పాలుగున్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం



**పినపాక/తరంగాలు:** కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం మరణంలో కూడా బంధం వీడకుండా మరణించిన దంపతుల సంగతి అందరికీ తెలిసిందే. మరణించిన వారిలో భర్త సుంకరి రాములు కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా కొనసాగడమే కాకుండా పినపాక పంచాయతీకి రెండు దఫాలుగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టడ%శీ%, పంచాయతీలోని గ్రామాలను అభివృద్ధి పదాన నడిపించడమే కాకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా చూసారని అటువంటి వ్యక్తి చనిపోవడం మండల కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నదని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. శనివారం బాధిత కుటుంబాన్ని స్థానిక నాయకులతో పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరఫున 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందచేసిన అనంతరం మాట్లాడుతూ 1998 నుంచి 2003, 2008 నుంచి 2013 వరకు రెండు దఫాలుగా పినపాక పంచాయతీ సర్పంచిగా బాధ్యతలను చేపట్టడం జరిగిందని ,కాంగ్రెస్ పార్టీకి15 సంవత్సరాలుగా తన అమూల్యమైన సేవలను అందించిన వ్యక్తి అని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దు అని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, సల్లూరి రామచంద్రయ్య, తన్నీరు రాము, సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తరంగాలు /సంగెం :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు,తెలంగాణని బంగారు తెలంగాణగా తయారు చేసిన ఒకే ఒక్కడు మన కేసీఆర్ అని అన్నారు. మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి మాట్లాడుతూ ఏర్రలు బారిన నేలలకు కాళేశ్వరంతో పచ్చగా మార్చి రైతులను రాజులు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, తాజా మాజీ సర్పంచులు గుండేటి బాబు,కక్కేర్ల కుమారస్వామి, గన్ను శారద సంపత్, వాసం రజిత సాంబయ్య,ఎంపీటీసీలు మెట్టుపెల్లి మల్లయ్య,రంగరాజు నరసింహ స్వామి, కట్ల సుమలత నరేష్,మండల సీనియర్ నాయకులు దోపతి సమ్మయ్య, కోదూరి సదయ్య,కదుదూరి సంపత్, కాగితాల జగన్నాథ చారి,సంగెం తాజా మాజీ ఉప సర్పంచ్ కక్కేర్ల శరత్,మండల యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్రా రాజు కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పోశాల ప్రవీణ్,వివిధ గ్రామాల అధ్యక్షులు ఎండీ మైనుద్దిన్,పూరం శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్,చిర్ర సాంబరాజు,చిర్ర రాజు, చిర్ర ప్రకాష్, గుగులోతు వెంకటేష్, వర్కాల రవి,కృష్ణ ప్రసాద్, రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.


# ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్.ఐ విజయ్‌కుమార్

- తెలంగాణ పోలీస్ బృందం తరువున పోటీల్లో పాల్గొన్న ఎస్.ఐ విజయ్...
- బంగారు పతకాన్ని అందించిన ఆర్.పి.ఎఫ్ ఐజీ మనోజ్ యాదవ్...
- ఎస్.ఐ విజయ్‌కి అభినందనలు తెలిపిన వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా...



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:** ఆల్ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఎస్ఐ దేశిని విజయ్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ నెల 12 నుండి 16వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ బృందం తరువున పాల్గోన్న ఎస్.ఐ విజయ్ సైటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వేష్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రధమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు.శుక్రవారం నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఎస్.ఐ విజయ్‌కు ఆర్.పి.ఎఫ్ ఐజీ మనోజ్ యాదవ్ పతకాన్ని అందజేసారు. ఈ ముగింపు వేడుకలకు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ముఖ్య అతిథిగా హాజరయి విజేతలకు అభినందలు తెలియజేసారు. ఈ సందర్బంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నా ఎస్.ఐ విజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

# తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్సిని కలిసిన ఎంపి ఆస్పరెంట్ అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** శనివారం రోజు హైదరాబాద్ నాంపల్లి లోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్సి ని అడ్వకేట్,కాంటెస్టెడ్ కార్పొరేటర్,గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ కందుకూరి రజినీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా తనకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయిస్తే అత్యధిక మేజర్టీ తో గెలిచి రేవంతన్నకి రాహుల్ గాంధీ కి బహుమానంగా ఇస్తానని తెలియజేసారు. ఇందుకు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భీరం రవీందర్ రెడ్డి, ఓబీసీ కో ఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే

- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నద్ద అనేది సిండికేట్ల సృష్టే
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు మాత్రమే "ఖాకీలు" కాదు
- డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు:మనసాని కృష్ణారెడ్డి

**తరంగాలు న్యూస్ మహబూబాబాద్:** ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్‌లు ప్రవేశపెట్టిందని డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మనసాని కృష్ణారెడ్డి అన్నారు. రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడిటేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారనే ఆరోపణలున్నాయి. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే



రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే పాత్రికేయులుపై చర్యలు తీసుకుంటామని కొందరు అధికారులు, ఖాకీలు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్‌కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న అధికారులు, పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంత్కెనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి.

## మహా జాతరలో తొలిసారి బైక్ అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**తరంగాలు /ములుగు ప్రతినిధి:**తెలంగాణ కుంభమేళగా పిలుచుకునే మేడారం సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం తొలిసారి బైక్ అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.తాడ్వాయి మండలంలోని మేడారంలో ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క సారక్క జాతర జరగనున్న విషయం తెలిసిందే. కోటి మందికి పైగా భక్తులు సందర్శించే మేడారం జాతర కోసం శనివారం మేడారం గిరిజన మ్యూజియంలో బైక్ అంబులెన్స్ లను రాష్ట్ర పంచాయతీరాజ్,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ప్రత్యేక అధికారులు ఎస్. కృష్ణ ఆదిత్య,రాధిక గుప్త, ప్రతిమ సింగ్ జెండాఊపి ప్రారంభించారు.ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తుల రద్దీ పెరుగుతుందని,ఆపద సమయంలో భక్తులకు సేవలు అందించడానికి నూతనంగా బైక్ అంబులెన్స్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.జాతరలో 40 బైక్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని, ఇందులో 21 రకాల వస్తువుల కిట్ ద్వారా భక్తులకు వైద్యం అందించడం జరుగుతు ందని తెలిపారు. ముఖ్యంగా రద్దీ ఉండే ప్రాంతాలలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులూ పడకుండా సమన్వయంతో దేవతల దర్శనం చేసుకోవాలని ఆపద సమయంలో సేవలు అందించే అంబులెన్స్ కి దారి ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా వైద్య అధికారి ఆలెం అప్పయ్య ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు....





**తరంగాలు/వర్ధన్నపేట:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి , ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహా స్వామి ,వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు తుల్ల కుమార స్వామి, కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్ ,మంచాల రామకృష్ణ, కో ఆప్షన్స్ సభ్యులు అజీమ్, అన్వర్, బిఆర్ఎస్ నేతలు తుమ్మల యాకయ్య ,సిలివేరు కుమారస్వామి, యాదవ్, నందిపాక భాస్కర్ ,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం

- సాంకేతిక పరిజ్ఞానంలో పట్టు సాధించాలి
- వీసీ డాక్టర్ చింతపని వీర వెంకట పురుషోత్తం రెడ్డి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం పూర్వపు చైతన్య డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి, చైతన్య పీజీ కళాశాల 12వ స్నాతకోత్సవం శనివారం కళాశాల చైర్మన్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్మర్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చంద్రశేఖర్, గౌరవ అతిథిగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కళ్యాణ్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. అనంతరం కళాశాల చైర్మన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల విరాళ సంఘం నియమావళి ప్రకారం అన్నీ నిబంధనలు సంతృప్తి పరిచిన తర్వాత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం తమ కళాశాలను చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం స్థాయిని 2019లో ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ విశ్వవిద్యాల యాన్ని భారత ప్రభుత్వం ప్రకటించిన తర్వాత 12వ స్నాతకోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు ఇది పూర్వపు డిగ్రీ కళాశాల, పీజీ కోర్సులకు సంబంధించిన మొదటి సాతకోత్సవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం ఎస్ చంద్రశేఖర్, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు, ఆంధ్రప్రదేశ్ పూర్వపు పర్యాటక పంచదార, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి ఐనుగాల పెద్దిరెడ్డి, సీనియర్ వాయిస్ ప్రెసిడెంట్ డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ కళ్యాణ్ చక్రవర్తి





వస్తున్నట్టు తెలిపారు. 24 విశ్వవిద్యాలయ సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని ఇందులో భాగంగా అమెరికాలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలతో కూడిన స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అకాడమిక్ ఇంటర్ పేస్ ప్రోగ్రాం బిఎస్సి, బి బి ఏ విద్యార్థులకు కోర్సు ప్రవేశపెట్టి అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విజయం అభ్యసించిన విద్యార్థులకు అదే కంపెనీలో ఉద్యోగాలు లభించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ఐబీఎంతో జాయింట్ డిగ్రీ ప్రోగ్రాం కోర్సులకు విద్యను అందించే అవగాహన ఒప్పందం, ఐఐసీటి హిందుస్థాన్ బిగ్ టెక్, సి ఎస్ ఏ సెల్ఫా డయాగ్నస్టిక్స్, వి కేర్ బయో ల్యాబ్స్, దివిటీ మెడికల్ బిల్డింగ్ కంపెనీ అమెరికా అజారా, హెల్త్ అండ్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి సంస్థలతో పరస్పర ఒప్పందాన్ని కలిగినట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో 8 నెలల్లో 45 మంది అధ్యాపకులు విశ్వవిద్యాలయ విరాళాల సంఘం చేత గుర్తింపు పొందిన ప్రముఖ జర్నల్లో 158 మంది పరిశోధన పత్రాలను ప్రచురించారు.ఈ సంవత్సరము విశ్వవిద్యాలయం 5 సంస్థ కథ హక్కులను చైతన్య అధ్యాపకులు ఐదు డిజైన్ పేటెంట్ హక్కులను,రెండు కాపీరైట్ హక్కులను పొందినట్లు తెలిపారు. పన్నెండు మంది అధ్యాపకులు వివిధ విభాగాలలో పేటెంట్ ప్రచురణలను పొంది 35 పుస్తకాలను 22 పుస్తకాలలో చాప్టర్లను ప్రచురించి ఈ విద్యా సంవత్సరంలో 6 జాతీయ మరియు అంతర్జాతీయ సెమినార్లను వివిధ శాఖల వారు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 88 మంది అధ్యాపకుల, 9 మంది కూ సూపర్వైజర్స్ పర్యవేక్షణలో 544 పరిశుద్ధములు పిహెచ్డి పరిశోధన కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైతన్య యాప్ ద్వారా విద్యార్థి యొక్క హాజరు శాతము సెమిస్టర్ పరీక్ష ఫలితాలు,నోటిఫికేషన్ మరియు డిజిటల్ గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. 2023 24 విద్యా సంవత్సరంలో 15 దేశాల నుండి 122 మంది విద్యార్థులు వేద కోర్సుల్లో ప్రవేశం పొందినట్లు తెలిపారు. అస్సాం బీహార్ ఢిల్లీ జార?ండ్ మహారాష్ట్ర మణిపూర్ ఒరిస్సా త్రిపుర బెంగాల్ నుండి 415 మంది విద్యార్థులు తమ కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్నట్లు వివరించారు. ఈ స్నాత కోసంలో 756 మంది విద్యార్థులు తమ డిగ్రీలను పొందినట్లు తెలిపారు. ఇందులో 113 మంది బిఎస్సి మ్యాథ్స్,88 మంది బిఎస్సి బయాలజీ, 49 బీఎస్సీ కాగ్నిటివ్ సిస్టమ్స్,76 మంది బీకాం,పదిమంది బిబిఎం,21 మంది బీసీఏ,11 మంది ఎమ్మెస్సీ కెమిస్ట్రీ,29 మంది ఎంఎస్సీ బయోటెక్నాలజీ,9 మంది ఎమ్మెల్సీ బయో కెమిస్ట్రీ,28 మంది ఎమ్మెల్సీ మైక్రో బయాలజీ,ఏడుగురు ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, 21 మంది ఎమ్మెల్సీ కంప్యూటర్ సైన్స్,90 మంది ఎంబీఏ 96 మంది ఎంసీఏ,11 మంది ఏం ఫార్మసీ మరియు ఇద్దరు ఎంటెక్ సిఎస్సి విద్యార్థులు పట్టాలు పొందినట్లు చైర్మన్ పురుషోత్తం రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి,పి ఆర్ ఓ. ఏ ఆర్ గాదె రాంబాబు,ఓ ఎస్ డి వీర వెంకటయ్య,రిజిస్టర్ రవీందర్, స్వర్ణ దేవి,విక్రం రెడ్డి,ప్రొఫెసర్ దామోదర్,వీర వెంకటయ్య, ప్రొఫెసర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రోజున జన్ను పరంజ్యోతి ఫౌండేషన్,మన అమెరికా తెలుగు సంఘం (మాట) సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జన్ను పరంజ్యోతి ఫౌండేషన్ చైర్మన్ జన్ను పరంజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నగరంలో పుట్టి విదేశాలలో స్థిరపడి తన మాతృభూ మి ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు.బాల్య దశలో ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల శ్రద్ధ వహించిన ట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు.జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ సమాజంలో వివిధ చెడు అలవాట్లతో ఐదు రకాల క్యానర్లు ప్రాణంతకరంగా






మారుతున్నాయని అన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరు క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ ప్రాణాంతకమైన వ్యాధు లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని తెలిపారు.తొలి దశలోనే క్యాన్సర్ నిర్ధారణ అయితే చికిత్స ద్వారా జీవిత కాలాన్ని పొడిగించిన వారమ వుతామనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.మాట వ్యవస్థాపక సలహాదారులు ప్రదీప్ సామల మాట్లాడుతూ మనం ఎదుగుతూ సామాన్యుల హితం కోసం చేతన్కెన సహాయంచేయాలనే ఉద్దేశం తో 'మాట'ను ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 800మం దికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా డాక్టర్ ధనుంజయ్ సేవా కార్యక్రమాల నిమిత్తం లక్ష నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాట అధ్యక్షు లు గానగోని శ్రీనివాస్, మాట ఇండియా కోఆర్డినేటర్ విజయభాస్కర్ రెడ్డి,డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్, ఒయాసిస్ పూర్వ విద్యార్థులు దినేష్,వైద్యులు చంద్ర, మాదాసి ప్రణయ్,ప్రహర్ష,రిటైర్డ్ ఎంఈవో ఎం.సదానం దం, బన్ను అరోగ్య సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం బస్ స్టాండ్ ను ప్రారంభించిన పంచాయతి రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**తరంగాలు /ములుగు ప్రతినిధి:** మహా జాతరకు వచ్చే భక్తులకు ఆరు వేల ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అందుబాటు లో ఉంచింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన సీతక్క మహాలక్ష్మి పథకం ద్వారా జాతర కు వచ్చే మహిళ భక్తులకు ఉచిత ప్రయాణం మేడారం జాతర కోసం ప్రత్యేకంగా అరవై ఎకరాల స్థల విస్తీర్ణం లో ఏర్పాటు బస్ స్టాండు ప్రాంగణాన్ని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎస్పీ శబరిష్ తో కలిసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలో నే అతి పెద్ద గిరిజన జాతర మేడారం శ్రీ సమ్మక్క సార లమ్మ జాతర కు ఆర్టీసీ ప్రత్యేకంగా ఆరు వేల బస్ లను నడపడానికి సిద్ధంగా ఉందని, మహాల క్ష్మి పథకం ద్వా రా జాతరకు మహిళ భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అన్ని ఏర్పా ట్లు పూర్తి చేసిందని అన్నారు. అనంత రం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతర తో పోలిస్తే ఈ సారి జాతర కు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందు లూ తలెత్తకుండా ఉండేందుకు అరవై ఎకరాల స్థల విస్తీర్ణం లో సువిశాల బస్ స్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ 18 తేదీ నుంచి 25 వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూ రు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ ఏ.శ్రీధర్ కరీంనగర్ జోన్ ఈడి రఘునందన్ రావు,లోకల్ డిపో మేనేజర్ ధరమ్ సీ%శీ%గ, వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు,వరంగల్ రెండో డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు

# సమన్యాయం కోసం సమగ్ర కుల గణన బి.సిల చిరకాల కోరిక

- **ఆచార్య కూరపాటి వెంకట నారాయణ**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం లో బి. సి. కులాల సమన్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన కు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని బి సి కులాల ఐక్య వేదిక నాయకులు,రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల చైర్మన్ ప్రొఫెసర్ కె. వెంకట్ నారాయణ అన్నారు.కాకతీయ విశ్వ విద్యాలయం దూర విద్యా కేంద్రం ప్రాంగణం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశానికి బీసీ ఐక్యవేదిక నాయకులు,పాస్ వ్యవస్థాక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు.మీడియా సమావేశం కు ముందు కే యు దూర విద్యా కేంద్రం ప్రాంగణం లో ఉన్న జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే విగ్రహాలను పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ 1931 లో జనగణన జరిగిందని,ఆ తర్వాత అనేక మార్లు జనాభా గణనలు జరిగినా ఓబీసీ కులగణన జరగలేదు.బీసీల కోసం చాకలి ఐలమ్మ,సర్దార్ గౌతు లచ్చన్న,కొండా లక్ష్మణ్ బాపూజీ,సర్వాయి పాపన్న లాంటి వాళ్ళు పోరాడారని ఆయన అన్నారు.ఏ ఐ సి సి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే సమగ్ర కుల గణన చేపడతాం అని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన చేపడతామని శాసన సభ కులగణన బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదింపజేశారు.దీనితో బి సి ల్లో ఆశలు చిగురించాయని ఆయన వ్యాఖ్యానించారు.బీ సీ కులాల సమగ్ర గణాన జరిగితే,వారికి విద్య ,ఉద్యోగ, రాజకీయ,రంగాలలో దక్కాల్సిన వాటా దక్కుతుందని ప్రొఫెసెర్ కూరపాటి వెంకటనారాయణ చెప్పారు.75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో మండల కమీషన్ ద్వారా రాష్ట్రంలో బీ సీ లకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీ సీ ల సమగ్ర కులగణన విషయంలో ప్రభుత్వం చేత ప్రకటన చేయించడంలో సీ ఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించడంలో సఫలికృతం అయిన రాష్ట్రం మంత్రులు పొన్నం ప్రభాకర్,ధనసరి సీతక్క,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వేం నరేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీ ఐక్య వేదిక నాయకులు, కే యు మాజి రిజిస్ట్రార్, ఆచార్య సదానందం మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకులుగా వాడుకుంటున్నారని,బీ సీ ప్రధాని అని చెప్పిన బీసీలకు ఒరిగిందేమి లేదన్నారు.ఈ సందర్భంగా విలేఖరుల సమావేశానికి అధ్యక్షత వహించిన బీ సీ ఐక్య కులాలవేదిక నాయకులు,పాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ సీ.ఏం రేవంత్‌రెడ్డి సమగ్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం, బహుజనుల ముఖాల్లో రేవంత్ సూర్యోదయం అని కొనియాడారు. తెలంగాణలోని బీసీ కులాల చిరకాలవాంఛ సమగ్ర కులగణన అని,ఇది జరిగితే బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమన్యాయం తో పాటు సామాజిక న్యాయం జరుగుతుందాన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో బీ సీ కులాల ఐక్యవేదిక నాయకులు ఆచార్య వద్దే రవీందర్, దయ్యాల సుధాకర్ అడ్వకేట్, బీ సీ సంగం జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, గునిగంటి శ్రీనివాస్,అడ్వకేట్, డాక్టర్ వీ.వీరాచారి,డాక్టర్ నల్లాని శ్రీనివాస్,డాక్టర్ శివ నాగయ్య,డాక్టర్ చాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చార్టెడ్ అకౌంట్ పై అవగాహన

- **లక్ష్యంతో చదివితే సీఏ సాధించవచ్చు**
- **ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ**






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** ప్రత్యక్ష పరోక్షంగా చెల్లింపు ప్రక్రియను చార్టెడ్ అకౌంట్ గా పిలువబడిందని ఐ సి ఏ ఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయభారపు హరికృష్ణ తెలిపారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్టెడ్ అకౌంట్‌లో రాణించాలంటే పదవ తరగతి ఉత్తీర్ణుల య్యాక ఇంటర్మీడియట్ విద్యా సంవత్స రంలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహించే సిఏ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అనంతరం సీఏ విద్యను అభ్యసి ంచ వచ్చని తెలిపారు.140 కోట్ల భారతదేశ జనాభాలో 3.8 లక్షల మంది చార్టెడ్ అకౌంట్లు మాత్రమే సేవలంది స్తున్నట్టు ఆయన తెలిపారు.సగటున ప్రతి సంవత్సరం సిఏ ప్రవేశ పరీక్షల్లో కనిష్ట స్థాయిలో పరీక్షకు హాజర వుతున్నట్లు పేర్కొన్నారు. దీనిని అధిగమించడానికి విద్యార్థిని విద్యార్థు లలో అవగాహన పెంచి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శ్రేణి వేతనం పొందాలంటే కేవలం చార్టెడ్ అకౌంట్ విద్యను అభ్యసిస్తే పొందవచ్చు అని ఈ సందర్భంగా విద్యార్థినిలకు సూచించారు.ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత చదువులు పూర్తి చేసిన ఉద్యోగ అవకాశాలు కనిష్ట స్థాయిలో ప్రకటనలు విడుదల చేస్తున్న తరుణంలో పోటీ తత్వం పెరగడం తో ఉద్యోగ అవకాశాలు తక్కువ స్థాయిలో లభిస్తు న్నట్లు వివరించారు. అలాంటి సమయంలో భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని చదివిన విద్యకు సాధికారత లభించా లంటే కేవలం చార్టెడ్ అకౌంట్ విద్యతోనే సా ధ్యమవు తుందని హరికృష్ణ తెలిపారు.లక్ష్యంతో చది వితే విలక్షణం గా జీవనం కొనసాగించవచ్చని చదివిన చదువుకు సార్ధకత లభిస్తుందని ఈ సందర్భంగా ఆ యన తెలిపారు.ఈ కార్యక్రమంలో కెరీర్ కౌన్సిలర్లు దివ్య,నిఖిత ప్రధానోపా ధ్యాయురాలు ఉమా, పద్మ,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నిట్‌లో అథెలెక్టిక్స్, ఖోఖో టోర్నమెంట్ ప్రారంభం







**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** నిట్ వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇన్‌స్టిట్యూట్ స్టేడియంలో మూడు రోజుల ఇంటర్ నిట్ అథెలెక్టిక్స్, ఖోఖో టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ అథ్లెట్,అర్జున అవార్డు గ్రహీత జోసెఫ్ జి అబ్రహం హాజరయ్యారు.అతిథులుగా వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి,డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొ. డి.శ్రీనివాసాచార్య, కాలికట్ నిట్ స్పోర్ట్స్ ఆఫీసర్,పరిశీలకుడు ధనేష్ పాల్గొన్నారు.జోసెఫ్ జి అబ్రహం మాట్లాడుతూ,నిట్ వరంగల్ లో ఇంటర్ నిట్ టోర్నమెంట్‌లను నిర్వహించడం సంతోషంగా ఉందని,ప్రతి విద్యార్థి శక్తివంతంగా,ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలన్నారు. భారతదేశాన్ని ఆరోగ్యవంతమైన దేశంగా మార్చేందుకు భారత ప్రభుత్వం ఫిట్ ఇండియా ఉద్యమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎన్‌ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఈ టోర్నీలో 20 ఎన్‌ఐటీల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందని,శారీరక దృఢత్వం చాలా ముఖ్యమైనది,ప్రతి విద్యార్థి తన దినచర్యలో ఫిట్‌నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలని అని తెలిపారు.ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.దయానిధి మాట్లాడుతూ ఎన్‌ఐటీ వరంగల్‌లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రతిరోజూ అదనపు అకడమిక్ యాక్టివిటీస్ నిర్వహిస్తోందని, ఇన్‌స్టిట్యూట్‌లో తరచూ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

# 21వ తేదిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి



**తరంగాలు/భూపాలపల్లి ప్రతినిధి:** శనివా రం రోజు చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు ఆధ్వ ర్యంలో జరిగిన హనుమకొండ పార్లమెం టు నియోజకవర్గం సమావేశముకు ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎంఎస్‌పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి హాజరై మాట్లా డుతూ ఈ నెల 21వ తారీకు పార్లమెం ట్ నియోజకవర్గం సమావేశముకు ఏడు నియోజకవర్గంలలోని ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమ ంలో ఏబిసిడి వర్గీకరణ అంశంలో మహనేత అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని సుప్రీం కోర్టులో జరిగిన విషయాన్ని సవివరంగా వివరిస్తారు గత 30 సంవత్సరాలు ఉద్యమం పోరాటాలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగ కు దక్కింది బిజెపి పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి కేంద్ర కేబినెట్ నుండి కార్యదర్శి కమిటీ వేసి సుప్రీంకోర్టుకు లేఖ కూడా రాసి పంపినారు వివిధ రాష్ట్రాల ప్రభుత్వ లాయర్లు కూడా సుప్రీంకోర్టులో మాదిగ కులాలకు అన్యాయం జరుగుతుందని రాజ్యాంగంలో పొందవలసిన హక్కుల కోసం ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు, మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమం చేసినాడు ఏబిసిడి వర్గీకరణ అయితే నా మాదిగ బిడ్డలు బాగుపడతారని ఆయన లక్ష్యం మాదిగ మాదిగ ఉపకులాలకు ఏకైక లక్ష్యం ఏబిసిడి వర్గీకరణ మా లక్ష్యం ఈ సమావేశంలో కలికోట రాజ పోచయ్య మాదిగ,పర్లపల్లి రవి మాదిగ, నేరెళ్ల భద్రయ్య మాదిగ, మట్టవడపో చయ్య మాదిగ,పర్లపల్లి సాంబయ్య మదిగ, గొల్లపల్లి చిరంజీవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకు కెవిపిఎస్ నిరంతరం కృషి

**కెవిపిఎస్ డైరీ క్యాలెండర్**

**ఆవిష్కరణలో కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :** శనివారం రోజు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్‌ను హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ... కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిన నాటినుండి ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన లక్ష్యాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించింది అని, వాటిలో ముఖ్యంగా దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం,కులాంతర వివాహితులకు నగదు ప్రోత్సాహం,ఎస్సీ ఎస్టీ కమిషన్,101 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని కొనియాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అంబేద్కర్ కలలుగన్న ఆశయ సాధన కోసం సమాజ ంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను అంతమొందించుటకు, రాజ్యాంగంలోని హక్కులను సంపూర్ణంగా వినియోగించుటకు కెవిపిఎస్ శ్రేణులు రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి,వివక్షకు గురయ్యే అన్ని వర్గాల ప్రజలు,విద్యార్థులు, యువజనులు, మహిళలకు రాజ్యాంగంపై అవగాహన శిబి రాలు నిర్వహించాలని రాజ్యాంగాన్ని అధ్య యనం చేయించి,ఆర్థిక,సామాజిక అంతరా లు లేని సమసమాజ స్థాపన కోసం కెవిపి ఎస్ నిరంతరం ఇదే స్ఫూర్తితో ఉద్యమించా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య,దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు జేమ్స్‌రాజ్ పాల్గొన్నారు.

# నాయిని విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్‌లు:డాక్టర్ నాయిని గోదారెడ్డి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :** శనివారం రోజు హన్మకొండ వడ్డేపల్లి లోని పింగిలి డిగ్రీ కళాశాలలో నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తనయురాలు డాక్టర్ నాయిని గోదారెడ్డి,అల్లుడు దేవన విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా డాక్టర్ గోదా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం,పరీక్షల సంసిద్ధత, రుతు పరిశుభ్రత,గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్లపై మహిళలకు అవగాహన కల్పించారు.ప్రతి నెల కొకసారి నాయిని విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అనంతరం మహిళలకు సానిటరీ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్



**తరంగాలు /వరంగల్ ప్రతినిధి:** శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు.అందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ నెల 19న సోమవారం రాహుల్ గాంధీని లక్నో లో కలవడానికి సమయం ఇచ్చారని,వరంగల్ పార్లమెంట్ లో అభివృద్ధిని అడ్డుకునేలా ఎన్నెన్ని అవరోధాలు ఉన్నాయో రాహుల్ గాంధీ కి వివరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో చింత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్యాదే నవీన్, కన్నాల రవికుమార్, హనుమకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట సమీకృత కూరగాయల మార్కెట్ భవన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు?


- వర్ధన్నపేట పట్టణంలో నత్త నడకన సాగుతున్న సమీకృత మార్కెట్ పనులు
- ఆహా ఓహో అంటూ 2 కోట్ల అంచనాలతో ప్రారంభించిన గత ఎమ్మెల్యే ఆరూరి మరియు మున్సిపల్ అధికారులు...
- కేవలం పిల్లర్ల వరకే పరిమితమైన భవనం తాగుబోతులకు, మూత్ర విసర్జనకు అడ్డాగా మారిన వైనం
- మొన్నటి వరకు అవిశ్వాస తీర్మానం అంటూ రాజకీయ పబ్బ%శీ% గడిపిన పాలకవర్గం



- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**తరంగాలు /వర్ధన్నపేట:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో కూరగాయలు కొనుగోలు చేయాలన్న ఉద్దేశంతో మూడేళ్ల క్రితం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో సుమారు రూ. 2 కోట్లతో సమీకృత కూరగాయల మార్కెట్ భవన నిర్మాణం చేపట్టారు. దీంతో మూడేళ్ల క్రితం చేపట్టిన భవన నిర్మాణం నేటి వరకు పూర్తి కాలేదు. కేవలం పిల్లర్లు పోసి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు మూడేళ్లైనా మార్కెట్ భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవ దంతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అది కాస్త తాగుబోతులకు,మూత్ర విసర్జనకు అడ్డాగా మారిందని ఆరోపిస్తున్న పట్టణ వాసులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి మార్కెట్ నిర్మాణ పనులు మొదలు పెట్టి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## భద్రకాళి దేవాలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్



**తరంగాలు /వరంగల్ ప్రతినిధి:** చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ రావు శనివారం రోజు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అలాగే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు జి. నాగభూషణం,కె.ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు,కొత్తపల్లి ప్రసాద్ రావు,బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఉన్నారు.

## వరంగల్ పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్..





**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదా రు హార్కర వేణుగోపాల్ రావు శనివారం రోజు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ టి సి మాజీ జోనల్ చైర్మన్ ఎస్. జగన్మోహన్ రావు, లేబర్ అడ్వైజరీ బోర్డు మాజీ సభ్యులు జి. నాగభూషణం,కె.ప్రవీణ్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు,కొత్తపల్లి ప్రసాద్ రావు,బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఉన్నారు.

## హనుమకొండలో ఎల్పిజి గ్యాస్ లీకేజీతో అగ్నిప్రమాదం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** శనివారం రోజు సాయంత్రం సుమారుగా 04:40 గంటలకు హనుమకొండ భవాని నగర్ లో గల సాదుల సాయి కృష్ణ ఇంట్లో ఎల్ పి జి గ్యాస్ లీకేజీ వలన అగ్ని ప్రమాదం జరిగినది. ఇంట్లో స్టౌ కిచెన్లో క్రింద పెట్టి, నాసిరకం రెగ్యులేటర్ వాడుతూ పిండివం టలు చేస్తున్న సమయం లో అగ్ని ప్రమాదం జరిగినది.ఇట్టి అగ్ని ప్రమాదం లో సుమారుగా ఒక లక్ష ఆస్తి నష్టం జరిగినది అని భావిస్తున్నాము.ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ఈ సంధ్బంగా నగర ప్రజలకు ఒక ముఖ్య సూచన ఏమి అనగా ఎప్పుడు వంట చేసిన స్టౌ ఎల్ పి జి సిలిండర్ కంటే ఎత్తులో ఉండే విధంగా చూడాలి.ఇట్టి అగ్ని ప్రమాదాన్ని ఆర్పిన వారిలో హనుమకొండ అగ్ని మాపక సిబ్బంది తో పాటు వరంగల్ అగ్ని మాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**తరంగాలు /వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా 27 వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ ఆధ్వర్యంలో అదేవిధంగా లేబర్ కాలనీ తెలంగాణ జంక్షన్ లో 18 వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఆసుపత్రి లోని రోగులకు పండ్ల పంపిణి చేసారు.అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, జడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల సునీల్ ,డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ , డివిజన్ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రంలో రికార్డుల తనిఖీ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:** శనివారం రోజు జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి హనుమకొండ అగ్ని మాపక కేంద్రం లో రికార్డ్ లను తనిఖీ చేశారు.తనిఖీ లలో భాగంగా స్టేషన్ కు ఈ మధ్యలో ఇచ్చినటువంటి కొత్త పరికరాలు,వాటి యొక్క పని తీరు పరిశీలించారు.ఎండా కాలం సమీపిస్తున్న తరుణంలో సిబ్బంది చాలా అప్రమతంగ ఉండాలని,ఫైర్ వాహనాలను ఎప్పుడు ఎటునటి రిపేర్లు లేకుండా చూసుకోవాలని తగు సూచనలు చేసి, సిబ్బంది యొక్క యోగ క్షేమాల గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ తో పాటు ఫైర్ ఆఫీసర్ నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు




**తరంగాలు /పర్వతగిరి:** పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు హెడ్మాస్టర్ గా పాత్ర పోషించిన బోయిని శ్రావ్యశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ జె.లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రను పోషిస్తూ, తమ అత్యుత్తమమైన ప్రతిభను ప్రదర్శిస్తూ,చక్కగా బోధించారు.అని ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తెలిపారు హెడ్మాస్టర్ కి ఉండే బాధ్యతలు క్లిష్టతరమైనవని, భోధనలో ఉన్న సాధకబాధకాలను విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ గా బెల్లం స్నేహ, ఎం.ఈ.ఓగా కొలిపాక శృతిక పాఠశాలను సందర్శించారు. న్యాయ నిర్ణేతలుగా ఫరీద్ . శ్రీధర్ వ్యహరించారు. భోధనలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్టులలో బోధించిన విద్యార్థులు భోదనలోని తమ అనుభవాలను తెలియజేశారు. విద్యార్థులు రశ్మిత, శివ కుమార్, ఆకాశ్, శివప్రసాద్, అరుణేశ్వర్, శ్రీజ,రక్షిత,అక్షిత, శృతి, ప్రణయ్, పూర్ణచందర్,శ్రావణి,ధనుష్, ఉపాధ్యాయులుగా వ్యవరించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, రమేష్,గఫార్,సదానందం గార్లు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన తీర్మానం ఆమోదం చరిత్రాత్మక నిర్ణయం: మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తరంగాలు/నర్సంపేట:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణం లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోబీసీ తీర్మానం పట్ల శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఎల్లయినా బీసీ ల బతుకులు మారలేదాన్నారు. దేశ జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలు విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యకం చేశారు.కుల గణన లెక్కలు రాగానే బీసీ ల పంచాయతీ రాజ్ రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. బీసీ గురుకులాలకు సొంత భవనాలు, విద్యార్థుల కు స్కాలర్షిప్ లు, ఫీజు రియంబెర్స్ మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే జెడ్పిటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల్లో ప్రకటించిన విదంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన తీర్మానంవిజయవంతం చేయుటకు వెంటనే సర్వే చేపట్టాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా నాయకులు శీలం వీరన్న గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, సొల్టీ సాంబయ్య గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్, జునూరి నరేష్ గౌడ్, కల్లెపు వెంకట్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, నవీన్ గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకప్ కంప్లీట్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలో ఇవిఎం ల ఫస్ట్ లెవల్ చెకప్ సజావుగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను సందర్శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకప్ లో తిరస్కరణకు గురయిన ఇవిఎం ల మరమ్మత్తులకు కంపెనీకి ఎస్కార్ట్ భద్రతతో తరలించారు. తిరస్కరణకు గురయిన ఇవిఎంలు కంపెనీకి వెళ్ళువరకు మార్గమధ్యలో ఎక్కడ వాహనాలు ఆపకూడదని బాధ్యులతో కలెక్టర్ అన్నారు. అనంతరం గోడౌన్ లో ఫస్ట్ లెవల్ చెకప్ అనంతరం భద్రపరచిన ఇవిఎం, వివిప్యాట్ల గదుల తాళాలు, సీళ్ళను కలెక్టర్ పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పరిశీలించాలన్నారు. భద్రతా సిబ్బందికి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, టాయిలెట్, వసతుల గురించి అడిగారు. భద్రతాపరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ హుస్సేన్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సింగు రాజయ్య, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు వెల్లువెత్తిన అభినందనలు

### మంజులను అభినందించిన సెర్ప్, బ్యాంక్ అధికారులు





**తరంగాలు/వర్ధన్నపేట:** ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ వివో ఏ గా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పంతిని గ్రామానికి చెందిన కోదాటి మంజులను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, ఐనవోలు మండలాల సెర్ప్, బ్యాంక్ అధికారులు, వివో ప్రతినిధులు స్వయం సహాయక బృందాల లీడర్లు, సభ్యులు శుక్ర, శనివారాల్లో వేర్వేరుగా తరలివచ్చి పుష్పగుచ్చాలు అందించి శాలువలతో ఘనంగా సత్కరించి మెమొండాలను అందజేశారు. మండలంలోని పంతిని గ్రామంలో శనివార%శీ% నిర్వహించిన సాయిరాం, శ్రీరామ్ గ్రామైక్య సంఘాల సమావేశాల్లో సభ్యులు వివో ఏ మంజులకు రాష్ట్రస్థాయిలో ఎక్కడ ఎవరికీ లేని ప్రాధాన్యతను జిల్లా అధికారులు ఆమె పేద మహిళలకు చేసిన మెరుగైన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాల, ఐనవోలు, వర్ధన్నపేట ఏపీఎంలు రాజకుమార్ వేణు మాట్లాడుతూ... వివో ఏ మంజుల వృత్తి దైవంగా భావించి పేద మహిళలకు నిత్యం అందుబాటులో ఉండి వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరచుటకు అంకిత భావంతో పనిచేయడం వల్లనే తగిన గుర్తింపు లభించిందని ఆమె సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ మంజులను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్, బ్యాంక్ అధికారులు సిబ్బంది వీర్ల వేణు, అశోక్, మోహన్ బాబు, గోలి కొమరయ్య, రమేష్ బాబు ,స్వామి, అనిల్, వివో ప్రతినిధులు మదూరు జ్యోతి, సట్ల లక్ష్మీ భవాని, బాల్య రజిత, కాపర్తి రాజేశ్వరి ,మదూరి సంధ్యారాణి ,బరిగెల సుజాత, బరిగల శారద ,కళ్లెపు విజయ ,సట్ల రాజేశ్వరి, ముంజ మణి, సిబ్బంది రేవతి ,మురళి ,స్వయం సహాయక బృందాల ప్రతినిధులు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి , శుభాకాంక్షలు తెలియజేసిన ఎంసిపిఐ (యు) నాయకులు



**నర్సంపేట / తరంగాలు:** నర్సంపేట ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ ని శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఏసీపీని కలిసిన వారిలో ఎంసిపిఐ ( యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ వంగాల రాగసుధ , ఎం సి పి ఐ (యు ) నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ , ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి , జన్ను రమేష్ ఉన్నారు.